శ్రీరామమందిరంలో ఘనంగా గాయత్రీ మహాయజ్ఞం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు శ్రీరామమందిర 15వ వార్షికోత్సవం సందర్భంగా కోటబొమ్మాళి ఆర్యసమాజం వారిచే గురువారం మందిర ప్రాంగణంలో ఘనంగా గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు శ్రీసీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద సంఖ్యలు మహిళలు గాయత్రీ మహాయజ్ఞం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త సనపల రమణమ్మకరుణ్‌కుమార్‌లు అన్ని సౌకర్యాలు కల్పించారు.

వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా ఉత్తరాంధ్ర సదస్సును జయప్రదం చేయండి

- నేడు ఇందిరా విజ్ఞాన భవన్ లో సదస్సు
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఉత్తరాంధ్ర అభివృద్ధి కై శుక్రవారం స్థానిక ఇందిరా విజ్ఞాన భవన్ లో నిర్వహించ నున్న వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా ఉత్తరాంధ్ర అభివృద్ధి - యువత పాత్ర అనే అంశం పై జరిగే సదస్సును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ పిలుపునిచ్చారు. స్థానిక కామ్రేడ్. ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నేతల కారణంగా దశాబ్దాల పాటు ఉత్తరాంధ్ర ప్రాంతం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, పాలక, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని నష్టం చేకూర్చిన బిజెపితో జతకట్టి ఉత్తరాంధ్ర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఐటీడీఏ ను ఏర్పాటు చేయాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని, ఉత్తరాంధ్రలో వలసల నివారణకు పాలకులు కృషి చేయాలన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి,అనేక అంశాలపై జరగబోయే సదస్సుకు జిల్లాలో ఉన్న యువత పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సదస్సులో ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి. ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి. రాజేంద్ర బాబు, ఎన్.లెనిన్ బాబు, ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

వృక్షజాతి మనుగడను కాపాడండి

విశాలాంధ్ర - పొందూరు : వృక్షజాతి మనుగడను కాపాడుతూ, అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తాడివలస ఉన్నత పాఠ శాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గురుగుబెల్లి గోపాలరావు తెలిపారు. మార్చి 21వ తేదీ ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో చెట్టు ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భూమి పై అడవుల విస్తీర్ణం గణనీయంగా పెంచాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. గ్లోబల్ వార్మింగ్ నివారణకు అడవులను పెంచడం, తద్వారా వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు రావాడ పాపారావు మాస్టర్, నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కో-ఆర్డినేటర్ పూజారి హరిప్రసన్న పాల్గొన్నారు.

రుషికుడ్డలో టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం రుషికుడ్డ గ్రామంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జనసేన నాయకుడు దాసరి రాజు, లోళ్ల రాజేష్ కలిసి ఆ గ్రామంలో ఇంటింటా పర్యటించి మేనిఫెస్టోలో పొందుపర్చిన సూపర్ సిక్స్ గురించి వివరించారు. వినూత్నసంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపిలతో కలిసి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొ న్నారు. ప్రజల మద్దతు కావాలని, సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పలు చోట్ల మహిళలు తిలకం దిద్ది ఆశీర్వదించారు. కార్యక్రమంలో సంది జానకిరావు, తెప్పల హరినాథ్, తెప్పల ఢిల్లేష్, నాగల జయరావు, కర్రి తాతారావు, తేజం, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థ ఉత్కృష్టమైనది

జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.మణి

విశాలాంధ్ర - ఆమదాలవలస : న్యాయవ్యవస్థ అత్యంత ఉత్కృష్ట మైనదని దానిని పరి రక్షించు కోవలసిన బాధ్యత న్యాయవాదులపై ఉందని ఆముదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్ మణి అన్నారు. గురువారం శ్రీకాకుళం మహిళా కోర్టులో ఏపీపీ గా ఎంపికైన చింతాడ సత్యనారాయణ, బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా హ్యాట్రిక్ సాధించిన కణితి విజయలక్ష్మి భాయ్ లను అభినందిస్తూ మాట్లాడారు. న్యాయాన్ని సమాజ సేవకు అందించాలని తెలిపారు. సన్మాన గ్రహీతలు సత్యనారాయణ విజ యలక్ష్మి బాయిలు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థితికి వచ్చా మని వివరించారు. వ్యవస్థలో భిన్నాభిప్రా యాలు ఉన్నప్పటికీ వాటిని సమన్వయం చేసుకొని పనిచేస్తామని వివరించారు. పలు వురు వక్తలు మాట్లాడుతూ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆముదాలవలస బార్ ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు హ్యా ట్రిక్ అధ్యక్షులకు, ఏపీపీ కి బార్ కౌన్సిల్ తర ఫున జూనియర్ సివిల్ జడ్జ్ ఆధ్వర్యంలో సభా అధ్యక్షత వహించిన బి సీతారాం, సీపాన గోవిందరావు, పూర్వపు బార్ అధ్య క్షులు పైడి వరహ నరసింహులు, న్యాయ వాదులు సాదు ధనుంజయ రావు, కూన వెంకట రాజ్యలక్ష్మి, బొడ్డేపల్లి మోహనరావు, బొడిగి రమణ, తమ్మినేని అన్నం నాయుడు, ప్రభాకర్ రావు, సీనియర్ జూనియర్ న్యాయ వాదులు సన్మానించిన వారిలో ఉన్నారు.

మంత్రి డా.సీదిరిని అధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర - పలాస : రానున్న ఎన్నికల్లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరుతూ లేబరుకాలనీ మంకి నమ్మ గుడిలో కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనందరావు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డులో ఎన్నిల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే మండలంలో బంటుకొత్తూరు పంచాయతీ పెద్దనారాయణపురంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు అసెంబ్లీకి పంపించాలని కోరుతూ పలాస మండల పార్టీ అధ్యక్షులు పైల చిట్టిబాబు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన పని చేసే నాయకుడు డాక్టర్ సీదిరి అప్పలరాజు అని అన్నారు. వైసీపీ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజును, ఎం.పి అభ్యర్థి పేడాడ తిలక్‌లను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కొమర దేవరాజు, పైల నర్సింహమూర్తి, గజ్జి బాలయ్య, కింతల బాబూరావు, మూల దయాకర్, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ మాధవరావు, ఎంపిటిసి అధికారి ప్రతినిధి బమ్మిడి దుర్యోదనరావు, జెసిఎస్ కన్వీనరు దువ్వాడ రవి, గొండు మోహనరావులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన అమ్మవారి వార్షికోత్సవాలు

విశాలాంధ్ర - పోలాకి : అమ్మవారి ఇలవేల్పైనా శ్రీ పాతపట్నం అమ్మవారి వార్షికోత్సవం సంద ర్భంగా ఘనంగా 12వ వార్షికోత్సవాలు ముగి సాయి. గురువారం ముగింపు వార్షికోత్సవాలు సందర్భంగా అంపలాం గ్రామంలో మంగళవారం, బుధవారం, గురువారం జరిగిన 12వ వార్షికోత్సవాలు గ్రామంలో ఘనంగా ముగి సాయి. గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ కళా రూపాలతో కార్యక్రమాలు జరిగాయి. గురువారం ముగిసిన సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లిన అమ్మవారి ఆశీస్సులు భక్తులు అందు కున్నారు. ఇంటింటికి జరిగిన పండుగ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో బంధువులను ఆహ్వానించి విందు తేనేటి విందుతో కార్యక్రమం ముగించారు.

అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ మనజి జిలానీ సమూన్

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మద్యం, నగదు తదితర అక్రమంగా రవాణా కాకుండా అనుక్షణం అప్ర మత్తత వ్యవహరించి పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజి జిలానీ సమూన్ అన్నారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో గల మండలంలో గల వసుంధర చెక్ పోస్ట్ ను గురు వారం సందర్శించి పరిశీలించారు. సరిహద్దు ప్రాంతంలో నున్న చెక్ పోస్ట దగ్గర జరగనున్న ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఏటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులు, ఇతర అధికారులతో మాట్లాడు తూనే సున్నితమైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ఈ క్రమంలో ఎటువంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్, పాతపట్నం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అప్పారావు, తహశీల్దారు జానకమ్మ, ఎంపీడీవో భాస్కర్ రావు, సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

ఎల్.వి.ఆర్ ఆధ్వర్యంలో 22 మంది విధ్యార్థులు రక్తదానం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన 22 మంది విధ్యార్థులు రక్త దానం చేశారు. మండలంలో సత్యవరం గ్రామంలో గత నాలుగు రోజుల నుండి ఎన్.ఎస్.ఎస్ శిబిరం నిర్వహిస్తున్న ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన విధ్యార్థులు గురువారం కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు, పివో, పాగోటి మోహనరావుతో సహా మొత్తం 22 మంది మోక్ష బ్లడ్ బ్యాంకుకు రక్తాన్ని అందచేశారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ప్రసాదరావు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో వున్న రోగుల ప్రాణాలకు ముప్పు కల్గకుండా రక్తాన్ని అందించి, వారికి పునర్జన్మ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అనంతరం మోక్ష బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజర్, తర్ర శ్యామ్‌సుందర్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రసాదరావుకు ఘనంగా సన్మానం చేసి, కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మోక్ష బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కళ్యాణి, రాంబాబు, విధ్యార్థులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడు సమక్షంలో వైకాపా నుండి టీడీపీలోకి ....

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చె న్నాయుడు సమక్షంలో గురువారం స్థానిక టిడిపి కార్యా లయంలో టెక్కలి నియోజకవర్గంతో పలు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీకి చెందిన కార్యకర్తలు, నాయకులు టిడి పిలో చేరారు. వీరికి అచ్చెన్నాయుడు పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టెక్కలి మండలం మేఘవరం పంచాయతీ నుండి యెదురు శంకర్ రెడ్డి, నందిగాం కర్రెన్న, దల్లి ఎర్రయ్య,జలుమూరి ధనుంజయ,దీర్ఘశి కుర్మయ్య,దల్లి నాగరాజులతో పాటు సుమారు 50 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. టెక్కలి మండలం తొలిసూరుపల్లి పంచాయతీ నుండి పర్రి కృపారావు మాజీ సర్పంచ్ గూన గోపాల్, చింతాడ రేవతి, గూన అశోక్, హనుమంతు ఆనంద్‌లతో పాటు సుమారు 25 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. అలాగే సంతబొమ్మాళి మండలం లింగూడు పంచాయతీ ఎం సున్నాపల్లి గ్రామం నుండి మైలపల్లి గోవర్ధన,తాయి ఏర్రన్న అర్జాల వెంకటరావు, సురపతి రామారావులతో పాటు 100 కుటుంబాలు తెదేపా, జనసేన కూటమిలో చేరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల తెదేపా అధ్యక్షులు బగాది శేషగిరిరావు, సంతబొమ్మాళి మండల తెదేపా అధ్యక్షులు జీరు భీమారావు , మండల మరియు పంచాయతీ నాయకులు, యువనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలన లోనే గ్రామాలు అభివృద్ధి

ఇంటింటా ప్రచారంలో ఎంపీపీ దానయ్య

విశాలాంధ్ర - మందస : వైసీపీ పాలనలో గతంలో కంటే ఐదేళ్లలో గ్రామాలు అభివృద్ధి బాట పట్టా యని మందస ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. గురువారం మండలం బైరిసారంగిపురం పంచా యతీలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత గ్రామాల్లో కొత్త వెలుగులు వచ్చాయని,రోడ్లు,డ్రైనేజిలు నిర్మాణం చేసుకున్నాం.అలాగే ప్రతి గ్రామంలో కూడా కోట్ల రూపాయలు అభివృద్ధి సంక్షేమం సాదించుకున్నామని అన్నారు.ప్రజల కోసం పని చేసే ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వం గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.పలాస ఎమ్మెల్యేగా డాక్టర్ సీదిరి అప్పలరాజు గెలిచిన అనంతరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్లు వేసుకున్నామని తెలిపారు.వైసిపి ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమం అందించారని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్ ను,ఎమ్మెల్యేగా డాక్టర్ సీదిరి అప్పలరాజును గెలిపించాలని కోరారు. నియోజక వర్గములో గత 5 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని గ్రామంలోని ప్రతీ ఇంటికి పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్య ర్థులకు చెరొక ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇన్చార్జులు సీర ప్రసాద్, బాడ జగన్నయకులు, పార్టీ అధ్యక్షులు మురపాల నారాయణ, సర్పంచ్ రట్టి సరస్వతి లింగరాజు,పితాతొళి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి చింతాడ గణపతి, ఎంపీటీసీ ప్రతినిధి మట్ట షణ్ముఖరావు, బేపల (చిన్న)తిరుపతి, బూత్ కమిటీ కన్వీనర్ లు కొర్రాయి రామారావు, దంతం లోకేశ్వరావు, పార్టీ పెద్దలు మద్దు దాలయ్య, గౌరకాల శ్యాం, మద్దు లక్ష్మణ్ రావు, గజ్జి దేశయ్య, గౌరకాల తేజమ్మ, కొమ్మనా గణేష్ పాల్గొన్నారు.

విద్య బోధనలో మెలకువలు అవసరం

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు బోధనలో మెలకువలు అవసరమని మండల విద్యా శాఖ అధికారి వెంకట రమణ తెలిపారు. సారవకోట మండలం అలుదు, వడ్డినవలస గ్రామాలలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను గురువారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్.పీ ప్యానెల్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు.

సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహిస్తాం

విశాఖపట్నం రేంజ్ డీఐజీ విశాల్ గున్నీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణపై ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్ష అనంతరం విలేకరులతో పత్రికా సమావేశం లో మాట్లాడుతూ, ఎన్నికలు నేపథ్యంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్పోస్టులు వద్ద నిరంతరం వాహనాలు తనిఖీ నిర్వహించి ఎన్ఫోర్స్మెంట్ చర్యలలో భాగంగా అక్రమ రవాణా జరిగే మద్యం, గంజాయి, నాటు సారా, డబ్బులు, ఇతర బహు మతులు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్సైలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ప్రతి ఒక్క పోలీస్ ఉద్యోగి అవగాహన కలిగి ఉండి ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రేంజ్ పరిధిలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా అన్ని ఇతర శాఖల సమన్వయంతో కార్యచరణ ఇప్పటికే రూపొందించమన్నారు.కేంద్ర, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్లు ప్రతి రోజు కొన్ని సూచనలు, నియమాలు జారీ చేయడం జరగుతుందని, అవి తూచా తప్పకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది పాటించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. పోలీస్ అధికారి తమ పోలీస్ స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయిలో గ్రామాల్లో సందర్శించి వల్నరు బులిటి మ్యాపింగ్ చేసి సమస్యత్మకా, అతి సమస్యత్మకా ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఎటువంటి అల్లర్లు,ఘర్షణలకు చోటు లేకుండా పాత నేరాలు, నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి 3624 మందిని బైండోవర్లు జరిగినట్లు, ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పోలీస్ అధికారి ఆయన పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలు సందర్శించి రూట్ మ్యాప్ పై అవగాహన కలిగి ఉండేలా చర్యలు చేపడుతున్నమన్నారు. జిల్లాలో ఇప్పటికే 7 అంతర్రాష్ట్ర చెక్పోస్టులు 4 జిల్లా సరిహద్దు చెక్పోస్టులు ఉన్నాయని, అలాగే రేంజ్ పరిధిలో గల 40చెక్ పోస్ట్ ల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం రవాణా గంజాయి, రవాణాకు అవకాశం లేకుండా పరిష్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో పూర్తి స్థాయిలో ఎన్.బి.డబ్ల్యూ లను అమలు చేసేలా చర్యలు చేపడు తున్నమ న్నారు. జిల్లా వ్యాప్తంగా 183 సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించామని ఆయా ప్రాంతాలలో ప్రతి రోజు అధికారులు సందర్శించి, కార్డన్ సెర్చ్, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామ న్నారు. సామాజిక మాధ్యమం వేదికగా అవాస్తవ ప్రచారాలు, ట్రోలింగ్లు తీవ్రంగా పరిగణిస్తామని వాటిపై ప్రత్యేకంగా నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలను మొహరించి, ఇప్పటికే గ్రేహౌండ్స్,స్పెషల్ టాస్క్ ఫోర్స్ సదురు ప్రాంతాల్లో గాలింపులు చేస్తున్నయని ఆయా ప్రాంతాల్లో ఎటువంటి ఘర్షణలకు, హింసలకు త్రోవ లేకుండా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక, అదనపు ఎస్పీ డా జి ప్రేమ కాజల్, సెబ్ అదనపు ఎస్పీ డి. గంగాధరమ్, డీఎస్పీలు, సీఐల, ఎస్ఐలు పాల్గొన్నారు.

రానున్నది చంద్రబాబు రాజ్యం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రానున్నది చంద్రబాబు రాజ్యమని, అందరి ముఖాల్లో వెలుగులు నింపడానికి తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఏ మేరకు గురువారం సాయంత్రం మండలం అక్కయ్యవలస గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఒక ఛాన్స్ పేరుతో ప్రజలు ద్వారా ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత జగన్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. గడచిన నాలుగున్నర సంవత్సర కాలంలో జగన్ ప్రభుత్వ హాయంలో రాష్ట్రవ్యాప్తంగా అవినీతి అక్రమాలు అరాచకాలు, భూ కబ్జాలు, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, ఎర్రచందనం అక్రమ రవాణా, హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసుల బనాయింపు భౌతిక దాడులు తదితర అక్రమాలు తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. వైసీపీ పాలనలో సామాన్య ప్రజల నుంచి భడ వ్యాపారస్తుల వరకు అందరూ తీవ్రంగా నష్టపోయారని చివరకు న్యాయవాదులు సైతం రోడ్డుపై వచ్చి పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. వైసిపి ప్రభుత్వం ఎప్పుడు పోతుందా చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారం చేపడతారా అని కోట్లాదిమంది ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మండల నాయకులు కింజరాపు హరివరప్రసాద్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రమక్రిష్ణ, కర్రి అప్పారావు, గొండు లక్ష్మణరావు, హనుమంతు అప్పలరాజు, బాడాన రమణమ్మ, వాన లక్ష్మి, దేవాది సింహాద్రమ్మ, జనసేన నాయకులు పల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడండి

జిల్లా కలెక్టర్ మనజి జిలానీ సమూన్

విశాలాంధ్ర - మెళియాపుట్టి : గ్రామాలలోనున్న పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ మనజి జిలానీ సమూన్ అన్నారు. గురువారం ఆయన ఆక స్మికంగా సందర్శించారు. ముందుగా మెళియాపుట్టి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి మండలములో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, కెరసింగి తదితర కొండపై ప్రాంతంలోనున్న పోలింగ్ కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లు, వాటికి రవాణా సౌకర్యము తదితర వాటి గురించి వివరాలును స్థానిక తహసిల్దార్, ఆర్వోలకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెళియాపుట్టి, జలకలింగుపురం గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలు అందులోనున్న వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏటు వంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెళియాపుట్టి మండల కేంద్రంలోని ఉన్న పోలింగ్ స్టేషన్లను ఆయన పరిశీలిస్తునే ప్రజలు నేరుగా పోలింగ్ స్టేషన్ వచ్చి వారు ఓటు వేసుకునే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని క్రిందిస్థాయి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఆయా పోలింగ్ స్టేషన్లు పరిధిలో విద్యుదీకరణ, త్రాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యం తదితర వాటిని పరిశీలించారు. అలాగే జలకలింగుపురం గ్రామంలో పోలింగ్ స్టేషన్ ముందర ప్రజలు వెళ్లి వచ్చే విధంగా డ్రైనేజీ, రహదారి సౌకర్యాన్ని సకాలంలో పూర్తయ్యేలా చూడాలని తహసిల్దార్ ను ఆదేశించారు. చిన్న చిన్న సమస్యలను గుర్తించి ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారితో పాటు స్థానిక అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టరు తోపాటు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్, పాతపట్నం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అప్పారావు, తహశీల్దారు జానకమ్మ, ఎంపీడీవో భాస్కర్‌రావు, సెక్టార్ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.

ఓటింగ్ ప్రక్రియపై అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా ఎన్నికల అధికారులకు జిల్లా స్థాయి ముఖ్య శిక్షణ బృందం అధికారులు ఎం.కిరణ్ కుమార్, బాలాజీ నాయక్, శేషగిరిలు కలిసి బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్స్ మిషన్ వినియోగంపై అవ గాహన కల్పించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన శిక్షణ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ ప్రారంభించడానికి ముందు, పోలింగ్ పూర్తయిన తర్వాత.. ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభానికి ముందు తప్పనిసరిగా ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ కనెక్షన్లు, బ్యాలెట్ యూనిట్లు సెట్టింగ్‌ను తనిఖీ చేసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియ, మాక్ పోలింగ్ ప్రక్రియను గూర్చి అందించిన బుక్ లెట్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి విధి నిర్వహణలో ఎలాంటి అవరోధాలు లేకుండా పని చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. శిక్షణలో ఓటర్స్ స్లిప్, ఫారమ్‌లు 17-ఏ, 17-బి, 17-సి, 14, 14-ఏ, ఎం-21, మాక్ పోల్ సర్టిఫికేట్, డిక్లరేషన్ ఫారమ్ వంటి అవసరమైన ఫారమ్‌లను పూరించడంపై ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చారు. శిక్షణ సమయంలో డిస్పాచ్ సెంటర్‌లో కార్య కలాపాలు, పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లు, పోలింగ్ ప్రారంభం విధానాలు, క్లోజర్ ప్రోటోకాల్‌లు, పోలింగ్ అనంతరం యంత్రాల సీలింగ్, మెటీరియల్‌ల సీలింగ్, ఈవిఎం, వివి ప్యాట్‌ల నిర్వహణపై కూడా చర్చించారు. శిక్షణలో మొత్తం 130 మంది ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు హాజరయ్యారు. వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఆడియో వీడియోల ద్వారా ఒక్కరోజు శిక్షణను పూర్తి చేశారు.

ఆరోగ్య పరిరక్షణకే మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర - మందస : ఆరోగ్య పరిరక్షణకే మెగా వైద్యశిబిరాన్ని నిర్వ హిస్తున్నట్లు శాతవాహన కళాశాల ఎ.వో బి.శివ అన్నారు. గురువారం శాత వాహన జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో చిన్నకేశుపురం, బంజీరు కేశుపురం గ్రామాల్లో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబి రంలో మందస వైద్యాధికారి ఎం.సంపతరావు 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.వోలు ఎన్.రామకుమార్, బి.శాంతారావు, వైద్య సిబ్బంది ఈ.వో ఎం.కృష్ణబాబు, ఏఎన్ఎం రూపావతి, హెల్త్ అసిస్టెంట్ డి.జయవర్మ, ఎం.ఎల్.హెచ్.పి ప్రవళిక, ఎల్.టి.నాగరాజు, ఆశ్యా వర్కర్లు ఎం.మహాలక్ష్మీ, జి.పార్వతిలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : స్థానిక రిమ్స్ ప్రభుత్వ వైద్యాశాల డిఈఐసిలో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ రోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నగరంలో గల స్థానిక బొందిలీపురంలో ఉన్న ఖ్యాతి ఫౌండేషన్ నిర్వాహకులు రఘుపతి శ్రావణి డౌన్ సిండ్రోమ్ పిల్లలకు పెన్సిల్స్, ఫ్రూటీ, రస్క్ మొదలగు తినిబండారాలను పంపిణీ చేసి మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ అనేది ఒక రకమైన జన్యు సంబంధమైన వ్యాధి అని, ఈ వ్యాధి ఉన్న పిల్లల్లో సరైన ఎదుగుదల, ఆలోచనాశక్తి తక్కువగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి వెయ్యి మంది పిల్లల్లో ఒకరు ఈ డౌన్ సిండ్రోమ్ డిజార్డర్‌తో బాధపడుతున్నారని, ఇలాంటి అనారోగ్య పరిస్థితిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతీఏటా మార్చి 21న వరల్డ్ డౌన్ సిండ్రోమ్ దినోత్సవంగా పాటిస్తారన్నారు. డౌన్ సిండ్రోమ్ ఉన్న పిల్లల్లో సాధారణంగా మిగతా పిల్లల కంటే పరిమాణంలో తక్కువగా ఉంటారని, వయసు పెరిగినా చిన్న పిల్లల మాదిరిగానే కనిపిస్తారన్నారు. పిల్లలు ఎదుగుదల లోపించి బాధపడుతున్నారంటే అది వారి తప్పు కాదని, ఒక జన్యుపరమైన సమస్య కాబట్టి అలాంటి వారిని నిందించడం, శిక్షించడం చేయకూడదని, వారి ఆలోచనలకు, చర్యలకు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఐసి సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. సంతబొమ్మాళి మండలం తెదేపా నేతల ఆధ్వర్యంలో కొల్లిపాడు పంచాయతీ కొల్లిపాడు గ్రామంలో ప్రతీ కుటుంబాన్ని కలిసి తెదేపా అధికారంలోకి రాగానే అందించబోయే పథకాలను ఇంటింటికీ తెలియజేసారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయుకులు తో పాటు మండల, పంచాయతీ ముఖ్యనాయకులు, తెలుగుయువత, ఐటిడిపి,తెలుగుమహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

25 నుంచి బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్ మా అన్నయ్య

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అనూహ్యమైన కథతో రానున్న' మా అన్నయ్య' మార్చి 25న ప్రారంభం, సోమవారం నుంచి శనివారంవరకు ప్రతిరోజు సాయంత్రం 6:30గంటలకు, మీజి తెలుగులో ప్రసారంకానున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మా అన్నయ్య సీరియల్ కథగంగాధర్ జీవితం చుట్టూ తిరుగు తుందన్నారు. ప్రముఖ నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనిపించనున్నారని, రాధమ్మ కూతురులో అరవింద్ పాత్రను పోషించడం ద్వారా విజయవంతంగా తన స్టార్ పవర్ ని స్థాపించుకున్నారనన్నారు. ఈ షో గ్రాండ్ లాంచ్ మరియు దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్- అనురాధగూడూరు మాట్లాడుతూ, జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మరొక విలక్షణమైన కథను తీసుకురావడం మాకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే కథాంశం, ప్రతిభావంతులైన నటీనటులతో రూపొందుతున్న ఈ కథ మన హృదయానికి చాలా దగ్గరగా ఉంటుంది, అంతే కాకుండా, తెలుగు బుల్లితెరపై తొలి సారిగా ఒక కథానాయకుడి కోణం నుంచి చూడబోతున్నమా అన్నయ్య ప్రేక్షకులను తప్పక అలరిస్తుందనన్నారు. ప్రధానపాత్ర పోషిస్తున్న గోకుల్ మీనన్ మాట్లాడుతూ.. 'జీ తెలుగులో నేను నటిస్తున్న రెండోసీరియల్ ఇది మా అన్నయ్య కథ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థమైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న ఈ సీరియల్ లో నటించడం చాలా ఆనందంగా ఉందనీ, భావోద్వే గాలతోకూడిన ఇలాంటి లోతైన పాత్రను పోషించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను' అన్నారు. మా అన్నయ్య ఈ సీరియల్ ప్రారంభం సందర్భంగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ వెండితెరపైనే కాకుండా బుల్లితెర ప్రేక్షకులకూ వినోదం పంచడంలో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే సీరియల్స్ కార్యక్రమాలతో విజయవంతంగా కొనసాగుతున్న జి తెలుగు మా పరిధిని విస్తరించేందుకు ఒక అద్భుతమైన వేదికను అందిస్తోందనన్నారు.

వివిధ రకాలు ధ్రువపత్రాలు జారీ కొనసాగించాలి

ప్రభుత్వ సిఎస్‌కి లేఖ రాసిన సామాజిక కార్యకర్త అప్పన్న



విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ రకాల ధ్రువపత్రాలు ప్రజలు అవసరాల దృష్ట్యా జారీ కొనసాగించాలని, సంతబొమ్మాళి మండలము బోరుభద్ర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గోనపు అప్పన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి కే ఎస్ జవహర్ రెడ్డికి లేఖ రాసారు. ఈ మేరకు సంబంధిత ప్రతులను స్థానిక విలేకరులకు అందజేసారు. రాష్ట్రంలో శాసనసభ, లోక్ సభ సాధారణ ఎన్నికలు దృష్ట్యా ముఖ్యమంత్రి చిత్రంతో ఉన్న వివిధ రకాలు ధ్రువ పత్రాలు జారీ నిలుపుదల చేశారని, దీంతో వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల నియమావళికి లోబడి స్పందన కార్యక్రమం నిర్వహణ, మరియు కుల, ఆదాయ, వికలాంగ, రెవిన్యూ, రైతు రికార్డులు ధ్రువీకరణ పత్రాలు జారీ ఆగిపోయిందని ఆ లేఖలో పేర్కొన్నారు. మండల, జిల్లా కేంద్రాలలో ప్రతివారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగం (స్పందన) కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ అధికారుల కు నివేదించటం ద్వారా సమస్యలు ను పరిష్కరించుకునేవాళ్ళని,. రాష్ట్రం లో ఎన్నికల నియమావళి దృష్ట్యా ఈ కార్యక్రమం రద్దు చేసారని. విద్యార్థులు విద్యాలయాల్లో ప్రవేశాలకు వివిధ పోటీ పరీక్షలకు నమోదు చేసుకునే అభ్యర్థులు రిజర్వేషన్ పొందేందుకు ఆదాయ , కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సివుందని అందులో పేర్కొన్నారు.

కోటబొమ్మాళిలో వైసీపీ నేతల ప్రచార జోరు



విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రచార జోరును పెంచారు. అందులో భాగంగా గురువారం మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజుల ఆధ్వర్యంలో కోటబొమ్మాళి మేజరు పంచాయతీ విద్యుత్ నగర్‌లో స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణలు, స్థానిక కన్వీనర్లు గృహసారధులతో ఇంటింటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను, టీడీపీకి ఓటేస్తే కలిగే నష్టాన్ని వివరిస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా కౌన్సిలర్లు కరపత్రాలు పంచుతూ వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యార్థిగా దువ్వాడ శ్రీనివాస్‌కు, శ్రీకాకుళం ఎంపీ అభ్యార్థిగా పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని రెండ వసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి మీద ఉందని వైసీపీ శ్రేణులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సచివాలయ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు కవిటి రామరాజు, మెట్ట సింహాచలం, బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, సుంకరి జనార్ధనరావు, గొద్దు చిరంజీవి, హనుమంతు హనుమంతు గోవింద్, బొడ్డు చెంచులు బోయిన క్రిష్ణారావు, బమ్మిడి శ్రీరామ్మూర్తి, పైడి సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 7న జిల్లా స్థాయి మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్ష



విశాలాంధ్ర - కవిటి : జిల్లాలో ఒడియా మాధ్యమం చదువుతున్న 5వ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) తరఫున ఏప్రిల్ 7వ తేదిన జిల్లా స్థాయి మేధా సమ్మాన్ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలాయి తెలిపారు. ఈ మేరకు గురువారం పెద్ద మెళియాపుట్టుగ జిల్లా పరిషత్ ఒరియా ఉన్నత పాఠశాల ఆవరణలో ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలాయి అధ్యక్షతన సన్నహక సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట, పలాస, మందస టెక్కలి, మెళియాపుట్టి, భామిని,పాతపట్నం మండలల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రతి పాఠశాల నుండి 5 మంది విద్యార్థులు చొప్పున సుమారు 500 మంది 5 వ తరగతి చదువుతున్న ఒడియా విద్యార్థులు పరీక్ష రాస్తారని తెలిపారు. ఒడియా విద్యార్థులకు ఒడియా మాధ్యమంలో ప్రతిభ పరీక్షలు రాసే అవకాశం లేనందున ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోషియేషన్ ఇలాంటి పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తుందని ఇలాంటి పరీక్షల వలన విద్యార్థుల్లో గల ప్రతిభ వికాశం, వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం జరుగుతుందని అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఒడియా విద్యార్థుల సంఖ్య పెరగడానికి దోహదపడుతుందని ఆపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలాయి తెలిపారు. పరీక్ష జరిగే రోజున మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు తమ మండలల్లో గల పరీక్ష కేంద్రంల్లో పిల్లల కొరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అలాగే ఉపాధ్యాయులు తమ పాఠశాల పిల్లలకు పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటలకు తీసుకువచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చెయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు ఉమా మహాపాత్రో, ప్రమోద్ కుమార్ పాఢి, ప్రదీప్ కుమార్ గౌడ, సదానంద గౌడ, క్షమానంద చౌధురీ, ఉషా కిరణ్ గౌడ, లక్ష్మీకాంత్ బెహర, తులసి ప్రధాన్, తారిణి ప్రధాన్, ప్రసాద్ గౌడ, గిరి ప్రధాన్, సుమన్, దేవదాస్, క్రిష్ణ పాడియా మండల ఒడియా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం : కూన రవికుమార్



విశాలాంధ్ర - ఆమదాలవలస : తెలుగుదేశం గెలుపుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జిల్లా టిడిపి అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. గురువారము తోటాడ, అక్కివరం గ్రామాలలో సూపర్ సిక్స్ పథకా లపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే కర పత్రాలు పంపిణీ చేసి తెలుగుదేశం యొక్క మేనిఫెస్టో వివరాలను మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ఆ పాలను అంత మొం దించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలు గుతాయని అన్నారు. రాష్ట్రంలో అనేక సంస్థ లు వస్తే మరికొన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఈ సందర్భంగా అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమిదే విజయమన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల వలె పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తల కు సూచించారు. ఈ కార్యక్రమంలో తమ్మి నేని చంద్రశేఖర్, హనుమంతు బాలకృష్ణ, జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్ రావు, పైడి మురళీధర్, బెండి రామ్మోహ న్రావు, నూకరాజు, కూన అమ్మజీ, తాంద్ర హరి, రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పాండవ సోదరుల ఔదార్యం

విశాలాంధ్ర - సోంపేట : కవిటికి చెందిన పాండవ రామారావు సోదరులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎంతో మంది పేదలకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న వీరిద్దరు సోదరులు తాజాగా సోంపేట సమీపంలో గల సీతయ్య ఫౌండేషన్‌లో కొత్తగా నిర్మితమవుతున్న దివ్యాంగ చిన్నారుల భవన నిర్మాణానికి సుమారు 10 వేల రూపాయల విలువైన ఇటుకలను గురువారం అందజేశారు. దీని పట్ల ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావు సోదరులు పాండవ రామారావు, శేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల బరిలో స్వతంత్రంగా మైనార్టీ అభ్యర్థి పోటీ



విశాలాంధ్ర - పలాస : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పలాస నియోజక వర్గంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నారని న్యాయవాది, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గ జిల్లా లీగల్ ఎడ్వయిజర్ జి.ఎం.ఎఫ్ అనిల్‌రాజు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన 35 వేల ఓట్లు ఉన్నాయని అన్నారు. గతం నుంచి నేటి వరకు మా వర్గానికి పాలకులు ఓటు బ్యాంకుగానే చూస్తున్నారే తప్పా తమ సమస్యలు కూడా పరిష్కరించలేదన్నారు. కాశీబుగ్గ శ్మశాన వాటిక ప్రహరీగోడతో పాటు పవర్‌బోరు ఏర్పాటు చేస్తామని నాలుగేళ్ల క్రితం ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, అంతే కాకుండా గ్రామాల్లో సమస్యలు పరిష్కరించని ఈ నాయకులు మాకు ఎందుకని, తమను కనీస స్థాయిలో పట్టించుకోలేని నాయకులు తీరుపై విసుగు చెందామని, తమ హక్కులను కాపాడు కునేందుకు మాలో నుంచి మంచి నాయకుడిని ఎంపిక చేసి ఎన్నికల బరిలో పోటీ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటించి తమ వర్గ ప్రజలతో పాటు ఇతరులు మద్దతును కూడా కూడగట్టుకొని మరో సమావేశంలో మా అభ్యర్థి పేరు ప్రకటించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి గంజి ఆర్.ఎజ్రా, కొత్తపల్లి అబ్రహం, బిషప్ సుందర్సింగ్, సూరాడ డానియల్, మీల జోగారావు, లవకుశ దాసరి ప్రసాద్, రవికుమార్‌లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీముఖలింగేశ్వరుని గ్రామోత్సవం

విశాలాంధ్ర - జలుమూరు : మండలం శ్రీముఖలింగంలోని శ్రీ ముఖలింగేశ్వర స్వామి గ్రామోత్సవం బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఫాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను పల్లకిలో వేంచేపు చేసి గ్రామంలో తిరువీధి చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామికి మంగళ హారతులిచ్చి దర్శించుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవసమాజ నిర్మాణానికి ఓటు హక్కే వజ్రాయుధం



విశాలాంధ్ర - సోంపేట : ప్రజా స్వామ్య వ్యవ స్థలో నవసమాజ నిర్మాణానికి ఓటు హక్కే వజ్రా యుధమని వెలుగు ఎపిఎం వివి రమణమ్మ పేర్కొ న్నారు. కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు, డ్వాక్రా మహిళలతో గురువారం ఓటర్లను చైతన్యపరుస్తూ సోంపేటలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవ హారం కూడా చేపట్టారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు జరగ బోయే ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకుని సమర్థులైన నాయకులను ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాణి, ధనలక్ష్మి, తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సన్నాహం

విశాలాంధ్ర - హిరమండలం : మండలం లోని ధనుపురం గ్రామం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హాన్ని ఏర్పాటు చేయుటకు ఆ గ్రామ యూత్ కమిటీతో దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి హిర మండలం మండల అధ్యక్షులు యడ్ల జగదీశ్వరరావు ఆ గ్రామ కమిటీ సభ్యులు మరి కొంతమంది కలిసి గురువారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంలో గోపి మాట్లాడుతూ అంటరానితనం రూపు మాపేందుకు అంబేద్కర్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, అయన విగ్రహాలు వాడ వాడలా ఏర్పాటు చెయ్యాలని పిలుపు నిచ్చారు. నేటికీ దళితుల మీద వివక్ష కొనసాగుతూనే ఉందని అవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ లాంటి వారు లేకుంటే దళితుల పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని, అయన విగ్రహాలు ఏర్పాటుతో పాటు ఆయన ఆశయాలు కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు.

కోడ్ అమలులో వివక్షత

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో పలు చోట్ల వివిధ రాజకీయ పార్టీలకు చెందిన హోర్డింగులను, ఫ్లెక్సీలను అధికారులు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. వై.సి.పి అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు చిహ్నంగా లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ దేవాలయానికి సమీపంలో వై.ఎస్. జగన్ భారీ చిత్రంతో నిర్మించిన విజయస్థూపం వద్ద పూర్తి స్థాయిలో తొలగింపులు చేపట్టకుండా అధికారులు వివక్షత చూపుతున్నారని విపక్షాలు, ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలో కూడా అధికార వై.సి.పి నాయకులకు చెందిన పోస్టర్ల తొలగింపులో కూడా సిబ్బంది అలసత్వం వహించారని, విజయస్థూపంపై ప్రస్తుత ముఖ్యమంత్రి ఫోటో ప్రస్ఫుటంగా కన్పిస్తున్నా దాన్ని పూర్తిగా కప్పడానికి ఉద్దేశపూర్వకంగా జాప్యం జరుగుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా..!

- మరోసారి అవకాశం ఇవ్వండి

ఎన్ని సూర్యారావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లా బార్ అసోసియేషన్ అభివద్ధికి, న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని, కావున మరోసారి తనకు అవకాశం కల్పించి జిల్లా బార్ అసోసియేషన్‌గా గెలిపించాలని జిల్లా బార్ అసోసియేషన్ అపద్ధర్మ అధ్యక్షులు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్ని సూర్యారావు సీనియర్, జూనియర్, మహిళా న్యాయ వాదులను విజ్ఞప్తి చేశారు. నగరంలోని ఓ ప్రైవేటు భవనంలో ఆయనన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులందరి సహకారంతో పలు అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. గతంలో హైకోర్టు న్యాయమూర్తులతో పలు నూతన భవనాలకు శంకు స్థాపనలు చేసినట్టు వివరించారు. అయితే కన్స్యూమర్ కోర్టు దూరంగా ఉండడం వల్ల పలు న్యాయవాదులు ఇబ్బందులు పడుతున్నారని, దానిని కూడా రానున్న రోజుల్లో జిల్లా కోర్టు ఆవరణలోనే ఏర్పాటు చేసేలా కషి చేస్తానన్నారు. 2024-25 సంవత్సరానికి గానూ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మరొకసారి అవకాశం కల్పిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. భూహక్కు చట్టంపై కూడా పలు నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టామని అందరి సహకారంతో జిల్లాలో ఈ కార్యక్రమాలను నిర్వహించినట్టు వివరించారు. బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగూరు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై ముందుండి పోరాడే నాయకుడు సూర్యారావు అని కొనియాడారు. భూహక్కు చట్టంపై రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించారని పేర్కొన్నారు. బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్ని సూర్యారావు సూర్యుడు లాంటి వారని, ఆ సూర్యుడు లోకంలోని సప్తజీవులకు సమానంగా వెలుగును పంచుతున్నట్టే సూర్యారావు కూడా న్యాయవాదులందరితో ఐక్యంగా మెలుగుతూ వారిని సమన్వయం చేసుకుంటూ వస్తున్నారన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాలరావు మాట్లాడుతూ జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, మూడుసార్లు అధ్యక్షులుగా పని చేసిన అనుభవంతో న్యాయవాదుల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. వీటితో పాటు అనేక సామాజికసేవ కార్య క్రమాలతో పాటు న్యాయవాదుల ఆరోగ్య పరిరక్షణకు కూడా కషి చేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో న్యాయవాదులు గేదెల ఇందిరా ప్రసాద్, బగాది అప్పలనాయుడు పాల్గొన్నారు.

తప్పుడు పోస్టులు పెడుతున్నవారిపై చర్యలు చేపట్టండి

పోలీసులకు ఫిర్యాదు చేసిన పేడాడ



విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దిగజార్చేందుకు కొంతమంది వాట్సప్ గ్రూపుల్లో, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడుతున్నారని అటువంటి వారిపై తక్షణ చర్య తీసుకోవాలని, వారిని గుర్తించి సమగ్రంగా విచారించాలని శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం జిల్లా పోలీస్ కార్యాలయం సైబర్ ఫిర్యాదుల విభాగంలో గురువారం ఫిర్యాదు చేశారు. ఇటీవల కొంతమంది కొన్ని ప్రైవేటు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఆ గ్రూపుల్లో తమ అనుమతి లేకుండా తమని సభ్యులుగా చేర్చి కాంగ్రెస్ పార్టీ పైన రాష్ట్ర జిల్లా స్థాయి నాయకుల పైన అపవాదులతో పోస్టులు పెట్టడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటికి సంబంధించిన పూర్తి ఆధారాల్ని సైబర్ క్రైమ్ పోలీసులకు సమర్పించామని డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ మీడియాకు తెలిపారు. పోలీసుల దర్యాప్తులో దోషులు ఎవరని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తాము కోరుతున్నామని స్పష్టం చేశారు. పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైడి నాగభూషణరావు, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి చింతాడ దిలీప్, కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు కోరాయి ప్రసాదరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదన రావు తదితరులు ఫిర్యాదు చేసిన బృందంలో ఉన్నారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని మాణిక్యపురం గ్రామానికి చెందిన జానకి బిసాయి (43) తను నివాసం ఉన్న ఇంటి దూలా నికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నట్లు ఎస్ఐ కే.రాము తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి ఒంటరిగా నివాసం ఉంటున్న జానకి బిసాయి అయిన వారు ఎవరూ లేక వివాహం కాకపోవడంతో మనస్థాపానికి గురై మృతి చెంది ఉండొచ్చని మృతురాలికి వరుసకు సోదరుడు దేవరాజ్ బిశాయి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కే రాము తెలిపారు.

రాళ్లు తేలిన రోడ్డుపై

రాకపోకలకు ఇబ్బందులు



విశాలాంధ్ర - జలుమూరు : మండలం నుంచి వెంకటాపురం, రామ చంద్ర పురం, సుబ్రహ్మణ్యపురం వెళ్లే రహదారి నిర్మా ణానికి నోచుకోక పోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై రాళ్లు తేలి ఉండటంతో ద్విచక్ర వాహనంపై కూడా వెళ్లలేక పోతున్నామని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆటో కూడా రాలేని దుస్థితి ఏర్పడిందని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు రోడ్డు బాగు చేయాలని కోరుతున్నారు.

ఎన్ఎసిఎల్‌లో కుదిరిన ఒప్పందం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : నాగార్జున అగ్రికం పరిశ్రమ అరినాం అక్కివలసలో కార్మికులకు యాజమాన్యానికి వేతన ఒప్పందం జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ విశాఖపట్నం సమక్షంలో గురువారం కుదిరినట్లు సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అమ్మన్నాయుడు వి తేజస్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి 2022 సెప్టెంబర్ తో వేతన ఒప్పందం ముగియడంతో నూతన వేతన ఒప్పందం కోసం పరిశ్రమ యాజమాన్యానికి సిఐటియు అనుబంధ వర్కర్స్ యూనియన్ చార్టర్స్ ఆఫ్ డిమాండ్స్ ను అందజేసింది అన్నారు ఈ అంశంపై పలు సార్లు చర్చలు జరిగాయన్నారు ఎలాంటి ఆందోళనలు నిరసనలు లేకుండా వేతన ఒప్పందం సజావుగా జరిగిందన్నారు ప్రస్తుతం జరిగిన ఈ వేతన ఒప్పందం 2025 సెప్టెంబర్ 30వ తేదీ వరకు అమల్లో ఉంటుందన్నారు.

గుర్తుతెలియని అస్తిపంజరం

భయాందోళనలో విశ్వనాధపురం గ్రామస్థులు



విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం విశ్వనాధపురం గ్రామంలో గల ఓ కొండ సమీపంలో గురువారం గుర్తు తెలియని అస్తిపంజరం గ్రామస్థుల కంట పడింది. దీంతో గ్రామస్థులు స్థానిక వీఆర్వో పైల దాలప్పకు సమాచారం ఇవ్వటంతో ఆయన స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ షేక్ మహ్మద్ ఆలీ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. వివరాల్లోకి వెళితే విశ్వనాధపురం గ్రామానికి చెందిన పలువురు గురువారం ఉదయం కొండ పక్కనుంచి వెలుతుండగా కొండ పక్కన అస్తిపంజరం గ్రామస్థుల కంటపడింది. ఈ అస్తిపంజరం ఆడ, మగ అనేది గుర్తుపట్టలేని రీతితో ఉండటంతో వారు బయపడి గ్రామానికి చేరుకొని సచివాలయ పోలీస్, వీఆర్వోలకు సమాచారం అందజేశారు. అయితే ఈ అస్తిపంజరం ఎవరిదని, ఇక్కడకు ఎలా వచ్చి ఉంటుందోనని గ్రామస్థులు భయాదోళన వ్యక్తం చేస్తున్నారు.

అద్యంతం అలరించిన నాదనీరాజనం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి డోలోత్సవంలో భాగంగా గురువారం ఆలయ ధర్మకర్త పొందల విజయ్ క్రిష్ణ ఆర్థిక సహకారంతో స్వామివారికి సుప్రభాత సేవ విశేష పూజలు చేపట్టారు. సాంస్కృతిక కార్య క్రమాల్లో భాగంగా మధురై ఎన్ శివ గణేష్ (గాత్రం), విశ్వేష్ చంద్రశేఖర్ (వాయులీనం), బుర్రా శ్రీరామ్ (మృదంగం), శ్రీకాకుళం కు చెందిన బంకు పల్లి దుర్గా శ్రీనివాస శర్మ (ఘటం) లచే నాద నీరాజనం కార్యక్రమం అధ్యంతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. మచిలీ పట్నం వాస్తవ్యులు మడమడ రాంబాబు చే హరికథ గానం ఉర్రూతలూగించింది.

రామ్ చరణ్ జన్మదినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా రామ్ చరణ్ యువశక్తి శ్రీకాకుళం జిల్లా ఆధ్వర్యంలో పుట్టిన రోజు వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ముఖ్యఅతిధిగా హాజరై రామ్ చరణ్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లాలోని వివిద ప్రాంతాల నుంచి తరలివచ్చిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామినాయుడు, రామ్ చరణ్ యువశక్తి రాష్ట్ర అధ్యక్షులు శివ చెర్రి ఇచ్చిన పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా రామ్ చరణ్ యువశక్తి అధ్యక్ష కార్యదర్శులు మజ్జి గౌతమ్ లింగాల హరిష్ లఆధ్వర్యంలో జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా తొలి రోజు 22 నుంచి 27 వరకూ రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నెల 22న శు క్రవారం మొక్కలు నాటే కార్యక్రమం, 23న శనివారం రామ్ చరణ్ పేరిట ఆలయాలలో ప్రత్యేక పూజలు, చలివేంద్రం ఏర్పాటు, 24న ఆదివారం శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ లో మెగా రక్తదాన శిభిరం, 25న సోమవారం అన్నదాన కార్యక్రమం, 26న మంగళ వారం వృద్ధాశ్రమంలో రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలు, 27న బుదవారం సర్వమత ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తైక్వాండో శ్రీను మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 27న పుట్టిన రోజు జరగనుండా వారం రోజుల ముందు నుంచే వివిద రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో రామ్ చరణ్ అభిమానులతో పాటు మెగా ఫ్యామిలీ అభిమానులు విరివిగా పాల్గొవాలని తైక్వాండో శ్రీను పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రామ్ చరణ్ యువశక్తి సభ్యులు సిద్ధూ,గోవింద్ చర్రీ,హేమంత్, సాయి మోహన్, బాలాజీ, కళ్యాణ్ లతోపాటు అల్లు అర్జున్ యువత అధ్యక్షులు నవీన్ ,కెల్ల గిరి,భాను,పవన్ కళ్యాణ్ అభిమాన సంఘ ప్రతినిధులు గొర్లె కిరణ్, సంతోష్, కిరణ్ రెడ్డి, విజయ్, పెయ్యల చంటి,సాయి దుర్గ తేజ్ అభిమానం సంఘం అధ్యక్షుడు జోగిపాటి వంశీ, వరుణ్ తేజ్ అభిమాన సంఘం అధ్యక్షుడు శీర రాజు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటీ ప్రతిష్టను ఇనుమడింప చేయాలి



విశాలాంధ్ర - ఎచ్చర్ల : గేట్లో ప్రతిభ చూపిన ట్రిపుల్ ఐటి విద్యార్థులు వర్సిటీ ప్రతిష్టను ఇనుమడింప చేసేందుకు కృషి చేయాలని ఆర్జీయూకేటీ విసి డాక్టర్ ఎం విజయ్ కుమార్ అన్నారు నూజివీడులో చదువుతున్న శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులు గేట్లో మంచి ర్యాంకులు సాధించడంతో వారిని గురువారం ఆయన అభినందించారు గేట్లో అత్యుత్తమ ప్రతిభ చూపేలా విద్యార్థులను ఆర్జీయూకేటీ ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కె వి జి డి బాలాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు గేట్లో కూడా ప్రతిభ చూపన అభినందియమన్నారు ఓర నాగేంద్ర భాస్కర స్వామి 349 ర్యాంకు కొమర శ్వేత శ్రీ 1000 64 గొట్టిపల్లి ఉదయ శంకర్ 1085 ర్యాంకులతో పాటు పలువురు విద్యార్థులు ర్యాంకులు సాధించడం పట్ల వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ గోపాలరాజు ఓ ఎస్ డి డాక్టర్ ఎల్ సుధాకర్ బాబు అకాడమిక్ డీన్ దువ్వూరి శ్రావణి తదితరులు పాల్గొన్నారు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సార్వత్రిక ఎన్నికలకు రాజకీయ పార్టీలు చేసే ముద్రణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రింటింగ్ దుఖా ణదారులకు ఎన్నికల పర్యవేక్షణాధికారి బి.సుదర్శన్ దొర కోరారు. గురువారం స్థానిక తహశిల్దార్ కార్యా లయంలో దుఖణదారులతో సమా వేశాన్ని నిర్వహించారు. కరపత్రాలు, గోడపత్రికలు తదితరాల ముద్రణలో ఖచ్చితంగా ప్రచురణ కర్తల పేర్లు, ప్రచురణ సంఖ్య, ప్రింటింగ్ ప్రెస్‌ల చిరునామాలు ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించి ముద్రణలు చేసే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముద్రించిన వాటి నాలుగు కాపీలను కంట్రోల్ రూమ్, నోడల్ అధికారికి, మీడియా సర్టిఫికేషన్ & మానిటరింగ్ కమిటీకి, పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి అందిబ్వాలని తెలిపారు.